# భక్తులతో కిటకిటలాడిన సిద్దేశ్వరస్వామి దేవాలయం

### జోరందుకున్న కార్తీక మాసం ప్రత్యేక పూజలు



**అమరాపురం, నవంబర్ 10 మనంన్యూస్ :** అతి పురాతనమైన, నొళంబ రాజులు పాలించిన, ప్రసిద్ధి శైవ క్షేత్రమైన అమరాపురం మండలం, హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. కార్తీక మాసం రెండవ ఆదివారం సందర్భంగా స్వామి వారికి పంచా మృతభిషేకం, రుద్రాభిషేకం, తదితర అభిషేకములు జరిపించి, ప్రత్యేక అలం కరణచేసి నవైద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వియోగం గావించారు. కార్తీకమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జోరం దుకున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్, సిద్దలింగేశ్వర, మహేష్ స్వామిలు తెలిపారు. ఈ ప్రాంత భక్తులేకాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు తదితర ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.


# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - నవంబర్ 11 - 2024 - పేజీలు 08


శ్రీ తులసిదామ

## వృద్ధాశ్రమానికి దారి చూపండి

### అధికారులు స్పందించి న్యాయం చేయండి




## వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

### ముఖ్య అతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




పల్లెనిద్రల ద్వారా

## గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం

- జిల్లా ఎస్పీ జగదీష్
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో పల్లెబాట పట్టిన పోలీసులు
- ఐదు సబ్ డివిజన్లలో పల్లెనిద్రలు




- ముందే చెప్పిన 'మనం' రెండోసారి ప్రారంభోత్సవానికి ఇద్దరు ముఖ్యఅతిథులు హాజరు
- అహుడా నుండి అనుమతులు రాకనే నిర్మాణాలకు శ్రీకారం
- చూడండి బాబులు.. ఆ భూమి ఆర్‌హెచ్, ఈసీ నకలు
- మదర్ డాక్యుమెంట్ బయట పెట్టడంలో అధికారుల మీనవేషాలు
- ఇదీ అనంత బస్టాండ్ సమీపంలోని సర్వే నంబర్ 153, 154 బాగోతం
- కోర్టుకెక్కిన భూమి.. కొనుగోలు చేస్తే ఫటాఫట్ పైసలేనా ?

(కథనం- 3)



## ఏమార్చి అమ్మేసేందుకు సంసిద్ధం..

# 'తగ్గేదేలే'

**అనంతపురం, నవంబర్ 10 మనంన్యూస్ :**

ఏ ప్రభుత్వం ఉంటే ఆ నేతల భజన.. అప్పుడు ఆ విధంగా ప్రారంభోత్సవం.. ఇప్పుడు ఈ విధంగా ప్రారంభోత్సవం. తగ్గేదేలే ! ఏవిధంగానైనా ఏమార్చి ఆ ప్రాంతంలోని ఆ స్థలం లో బిల్డింగులు కట్టి అమ్మేసేందుకు సిద్ధమవు తున్నట్లు కనిపిస్తోంది. ఇదే విషయంపై అనంత నగరంలోని బస్టాండ్ ఎదురుగా సెంట్రల్ పార్క్ స్థలం పరిసరాల్లో సర్వేనెంబర్ 153, 154 లో చోటు చేసుకుంటున్న భూ భాగోతాన్ని **'మనం'** దినపత్రిక ఓ రెండు పత్రికా కథనాలతో పాఠకు లందరికీ, పాలకులు, ఉన్నత అధికారులకు తెలిసేలా.. కొన్ని ఆధారాలతో కథనాలను ప్రచు రించాం. అందులో ఒకటి నవంబర్ 4న **"వంక, మాస్టర్ ప్లాన్ రోడ్లు మింగేసారు"** అంటూ అడ్డదిడ్డ అనుమతుల కోసం అహుడాకు టోకరాకు శ్రీకారం అంటూ ఒక కథనాన్ని, నవంబర్ 7న **"అతిథిలే పెట్టుబడి, అదిరిందయ్యా నాగరాజు"** అంటూ మరో కథనాన్ని ప్రచురించాం. అయితే ఈ ఎన్‌క్లేవ్‌కు సంబంధించిన ఓ ముఖ్య పార్టనర్ ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు అని తెలిసింది. ఆయనకు నేతలతో

**-మిగతా 2లో**

## ప్రశాంతి నిలయంలో ఘనంగా గ్లోబల్ అఖండ భజన



**పుట్టపర్తి నవంబర్ 10 మనంన్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శనివారం సాయంత్రం గ్లోబల్ అఖండ భజన ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల సాయి భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. హరియాణా, చండీగర్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మరాఠీలు భజన బృందాలు సత్యసాయి బాబా గీతాలాపన చేశారు. భక్తులు ఆధ్యాత్మిక చింతనలో మునిగితేలారు.



## రేయ్ బావ.. రేయ్ మామ..

# 34 ఏళ్ల తర్వాత అలా కలిశారు

- పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక
- పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడే సందడి



**అనంతపురం/కూడేరు, నవంబర్ 10 మనంన్యూస్ :**
రేయ్ మామ, రేయ్ బావ.. ఏరా సన్నగా అయ్యావు, నీవేమిరోయ్ చాలా లావు అయ్యావు. రేయ్, ఆ పాప రా మనల్ని ఏడిపించిందే గుర్తు పట్టావా.. మన స్కూల్లో గుర్తుపట్టావా నలుగురు పిల్లలు అంటారా అందరూ మంచిగా సెటిల్ అయిపోయారట. నీ పరిస్థితి ఏమిటి రా.. అంతా మంచిగున్నారు కదా.. అంటూ పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ 34 ఏళ్ల తర్వాత అపూర్వ విద్యార్థులు అలా కలిశారు. ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయురాళ్లు వారిని మందలించి విద్యాభ్యాసం నేర్పిన స్మృతులను గుర్తించుకున్నారు. ఇదంతా ఎక్కడో కాదు కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-1991లో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో చదువులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలవాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం ఒకరినొకరు పలకరించుకుంటూ ఆప్యాయంగా కలిసినా సన్నివేశం దృశ్యాలు స్థానికులను చూపరులను ఇట్టే ఆకట్టుకున్నాయి. తమకు కూడా ఇలాంటి అవకాశం వచ్చి ఉంటే ఎంతో బాగుండునని మరికొందరు పలువురుతో చర్చించడం కనిపించింది.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు జిల్లా జట్లు



**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో ఆదివారం అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలకు సంబంధించి జిల్లా ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంపికైన జిల్లా క్రీడాకారులు ఈనెల 15, 16, 17వ తేదీల్లో ప్రకాశం జిల్లా కందుకూరులో జరుగు 38వ అంతర్ జిల్లాల (రాష్ట్ర స్థాయి) పోటీలలో పాల్గొంటారని జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.గురుస్వామి తెలిపారు. విజేతలను జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సంఘం వైస్ చైర్మన్ కుల్లాయి స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శాంతరాజు, సీనియర్ శిక్షకులు కేశవ, వెంకట్, మణింద్ర, కృష్ణబాబు అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో వి.శృతిక్, ఎస్.శ్రీకర్, ఎస్.జస్విన్ సాయి, బి.జస్వంత్, యు.రిత్విక్, ఎస్.విరంచి, ఎస్.షాబీర్, కె.దర్శిత్, ఎస్.ఈశ్వర్, ఎల్.హర్షవర్ధన్ రెడ్డి, వై.ప్రణీత్ రెడ్డి, టి.భవేష్ బాలురు ఉండగా.. బాలికల్లో టి.ప్రవర్తి, డి.పూజ, యు.సింధు, జి.చైతన్య, వై.ప్రణవి శ్రీ, ఎస్.హేమశ్రీ, ఎం.ధన వర్షిని, బి.సాయి తన్వి, ఎస్.సాయి సంకల్ప, ఎస్.వైష్ణవి ఎంపికయ్యారు.

అట్టహాసంగా ఎస్ఎస్‌బీఎన్ పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం



**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ :**
ఎస్ఎస్ బీఎన్ హైస్కూల్‌లో నిర్వహించిన 2007-08 ఎనిమిది బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఆదివారం ఎస్ఎస్‌బీఎన్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. మీ విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈరోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణ అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని. అలాంటి పనిని విద్యార్థులు ఎంతో సమయాన్ని వెచ్చించి.. అందరిని కలపాలనే ఆకాంక్షతో నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. మేం విద్యను నేర్పిన విద్యార్థులు తమ కళ్ళముందే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడడం మాకు ఎంతో ఆనందపరిచే విషయం అన్నారు. అదేవిధంగా మీ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మీ బ్యాచ్లో అత్యంత ఆర్థికంగా, అనారోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న మిత్రులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. చివరిగా విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, సాంస్కృతి కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తగ్గేదే లే !

## ఏమార్చి అమ్మేసేందుకు సంసిద్ధం

*(మొదటి పేజీ తరువాయి)*




ఆర్ హెచ్ కాపీలో కూడా స్పష్టంగా షేక్ హుస్సేన్ సాబ్ పేరు

ఉన్న పరిచయాలు కారణంగా గతంలోనే వైసీపీ ప్రభుత్వంలో ఓ బ్రోచర్ విడుదల చేయించారనీ.. అయితే అది అప్పట్లో సక్సెస్ కాకపోవడంతో మళ్లీ కూటమి ప్రభుత్వంలో అతిథులే పెట్టుబడిగా ఆహ్వాన పత్రిక ముద్రించి, సంబంధిత శాఖ అధికారులతో మమేకమై, భవన నిర్మాణాల వేగం పెంచేందుకు సంసిద్ధమైనట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ భూమి వివాదంలో ఉందని ఆ నేతలకు తెలిసినా.. ఓ ఇద్దరు ప్రజా ప్రతినిధులు హాజరు కావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇదిలా ఉంటే.. బాలాజీ బిల్డర్స్‌కు అనంతపురంలో అక్కడక్కడ చాలా మంచి పేరు ఉంది. అలాంటివారు నగరపాలక నుండి కానీ, అహుడా నుండి కానీ పూర్తిస్థాయిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, భూమి వివాదంలో ఉంది. మాస్టర్ ప్లాన్‌లోని రోడ్లు మింగేశారని **'మనం'** పత్రికా బృందం ఆరోపిస్తున్నా.. ఎలాంటి సమాధానం చెప్పకుండా అది కూడా వారి వద్ద ఉన్న మదర్ డాక్యుమెంట్స్ చూపించకుండా, ఆ ప్రాంతంలో తోడుతుంటే మురుగునీరు బయటకు వస్తున్నా ఖాతరు చేయకుండా.. భవంతుల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఉండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూమి ఆర్‌హెచ్ కాపీ, ఈసీ నకలులో ఇలా.. అనంత నగరంలోని బస్టాండ్ ఎదురుగా ఎన్టీఆర్ మార్గ్‌కు ఆనుకొని, సెంట్రల్ పార్క్ స్థలం పరిసరాల్లో సర్వే నంబర్ 153/1, 154/3లోని దాదాపు 1.73 ఎకరాల్లో బాలాజీ మురళి ఎన్‌క్లేవ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్థలానికి సంబంధించిన ఆర్‌హెచ్ కాపీలోను, ఈసీ నకలులోను.. కూడేరు షేక్ హుస్సేన్ సాబ్ పేరు స్పష్టంగా కనిపిస్తుంది. వారికి సంబంధించిన వారు పలు ప్రముఖ దిన పత్రికలలో బహిరంగ ప్రకటన కుడా ఇచ్చారు. సర్వే నెంబర్ 154/3, 4, ఓఎస్ నెంబర్ 110/2024లోని సంబంధించిన ఆస్తి ఎటువంటి కొనుగోలు అమ్మకం జరపకూడదని ఓ న్యాయవాది ద్వారా ప్రకటన చేశారు. అయితే అన్ని తెలిసినా.. ఆ స్థలానికి సంబంధించిన కనీస వివరాలు కూడా తెలుసుకోకుండా ఓ ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఆ ఎన్‌క్లేవ్ రెండవసారి ప్రారంభోత్సవానికి హాజరు కావడంపై పలువురు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను కూడా ఏమార్చి అటువైపు ఉన్న తమకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఇదే విషయాన్ని కలెక్టర్‌కు, నగరపాలక సంస్థ కమిషనర్‌కు కూడా తెలియజేశామని అంటున్నారు. ఈ ఎన్‌క్లేవ్‌కు సంబంధించిన కొనుగోలుదారుడా **'జరభద్రం'** అంటూ విజ్ఞప్తి చేస్తూ.. మరింత సమాచారంతో పాఠకుల ముందుకు మీ **'మనం'** వస్తుంది.









మనం దినపత్రికలో ప్రచురితమైన కథనాలివే..




మాన్యువల్ ఈసీలో ఇలా..

# ప్రాచీన ఆలయాలపై మరింత సాహిత్యం రావాలి

– చరిత్ర కారుడు మైనా స్వామి వ్రాసిన పుస్తకావిష్కరణ సభలో వక్తల అభిప్రాయం



**పుట్టపర్తి నవంబర్ 10 మనంన్యూస్ :** ప్రాచీన ఆలయాల విశిష్టతను తెలపడం కోసం మరింత సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ గుండ్లూరు బాలసుబ్రమణ్యం చెప్పారు. చరిత్రకారుడు మైనాస్వామి వ్రాసిన ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని పుట్టపర్తిలో ఆదివారం నాడు జరిగిన ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తూ మైనాస్వామి చేస్తున్న కృషిని అనుసరిస్తున్న మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పరిశోధకులను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ గుండ్లూరు బాల సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా గుండ్లూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని వేల ఆలయాలు ఉన్నాయని వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం అతి తక్కువగా లభ్యమవుతుందని, ప్రతి ఆలయంపై ఒక పుస్తకాన్ని తీసుకొని రావాలని దేవాదాయ శాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు. పుస్తకావిష్కరణ అనంతరం మైనాస్వామి మాట్లాడుతూ బృహత్తర పర్యాటక వలయం అభివృద్ధిలో భాగంగా తాను ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని వ్రాశానని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హేమావతి నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వరకు గల ప్రాచీన ఆలయాల పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఒక నివేదికను సమర్పించినట్టు తెలియజేశారు. ఆ నివేదిక ఆధారంగా అభివృద్ధి జరిగితే ఆయా ప్రాంతాల రూపురేఖలు సమూలంగా మారడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుందని ఆదాయం లభిస్తుందని చరిత్రకారుడు మైనాస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మైనాస్వామి సహకారంతో కదిరి నరసింహస్వామి సన్నిధి పై ఒక పుస్తకం తీసుకు రావాలని సంకల్పించినట్టు చెప్పారు. ప్రాచీన ఆలయాల వైభోగం గురించి తెలుసు కోవాలంటే భావితరాలకు తెలియ చెప్పాలంటే ఇటువంటి పుస్తకాలుమరిన్ని రావాలని శ్రీనివాసరెడ్డి అభిలాషించారు. ప్రాచీన ఆలయాలను సందర్శించడం ద్వారా మనోవికాసం కలగడమే కాకుండా, ఆచార సంప్రదాయాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని వీ.హెచ్.పి నాయకుడు డాక్టర్ వేదవ్యాస్ తెలియజేశారు. పుట్టపర్తి ప్రాధాన్యతను భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవలను వివరిస్తూ మైనాస్వామి గతంలో రాసిన పుస్తకాన్ని పునర్ ముద్రించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ఆర్ కొండమరాజు కోరారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు పట్టు కొమ్మలుగా నిలిచిన ఆలయాల గురించి మరింతగా ప్రచారం నిర్వహించాలని పుట్టపర్తి పురపాలక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ రత్నప్ప పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కోట సత్యం మాట్లాడుతూ ఆలయాల చరిత్ర, సంస్కృతిని వెలికి తీయడం కోసం సుమారు 35 సంవత్సరాల నుంచి మైనాస్వామి పరిశోధన చేస్తుండడం తాను ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నానని అభినందించారు. తెలుగుదేశంనాయకుడు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూఆలయాల భూములను పరిరక్షించాలని దేవాదాయ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వంగంపల్లి గోపి తదితరులు మైనాస్వామి పరిశోధనను కొనియాడారు.

# ఆధార్ అప్డేట్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు,ప్రజలు



**పామిడి నవంబర్ 10 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని కేంద్రంలో ప్రభుత్వ ఎస్సీ ,ఎస్టీ ,బిసి,హాస్టల్ ఆవరణంలో కలిసి సమావేశ నిర్మించారు,వారు మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ వలన విద్యార్థులు వృద్ధులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆధార్ కరెక్షన్ ను 2000 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయినా విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్. సర్టిఫికెట్ లేక పోవడం గతంలో అంగన్ వాడీల కేంద్రాలకు పుట్టిన పిల్లలు తేదీని సమయాన్ని ఆయా తల్లి దండ్రులు బంధువులు వెళ్ళినమోదు చేయిచేవారు స్కూల్ ల్లో పేరు ఒకటి పుట్టిన తేదీ ఒకటి తల్లి దండ్రులు పేరు కొన్ని తప్పిదాలు ఉండడంతోప్రస్తుతఆధార్‌లోఒక లాగా ఉండడంతో విద్యార్థులు, విద్యార్థి,దివ్యాంగులు, వృద్ధులు, ఆధార్ అప్డేట్ కావడంలేదు పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే తప్పు రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద వదితే నగదు జమా కాదు ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు సచివాలయ లకు డేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు వెళ్ళితే రెండు వేలునుంచి ఆరు వేలు వరకు వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వీటిపై పూర్తిగా విచారణ చేపట్టిన చర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి భాస్కర్ .మనోజ్ గోవర్ధన్. రామాంజనేయులు .మణికంత రాజశేఖర్ యాదవ్అంజిశీను బి. మోహన్ పాల్గొన్నారు

# అప్పన్నులను అన్నివేళలా ఆదుకుంటూ

మానవత్వానికి ప్రతిరూపంగా ఎస్సై రమేష్ బాబు – బిడ్డలు వదిలేసిన తల్లిని శ్రీ మాతృశ్రీ ఓల్డ్ ఏజ్ హెూమ్‌కు తరలింపు



**సోమందేపల్లి టౌన్ నవంబర్10 మనంన్యూస్ :** పోలీస్ అంటే ఒక భయం. పోలీస్ స్టేషన్ అంటే ఒక మృత్యు గారం అనుకునే రోజుల నుండి పోలీస్ అంటే ఒక ఫ్రెండ్లీ, పోలీస్ స్టేషన్ అంటే అత్తవారు ఇల్లుల సకల మర్యాదలతో పాటు, అన్ని విధాల న్యాయం చేకూర్చే ఒక గుడి అని నిరూపిస్తున్న ఒక మానవతా మూర్తి సోమందేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమేష్ బాబు. దశాబ్దాలుగా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు అప నమ్మకం ఉండేది. పోలీస్ స్టేషన్కు పోయిన ఒకటే కాటికి పోయిన ఒకటే అనే సాంప్రదాయం ప్రజల నోళ్ళలో నాన తుండేది. ఇటీవల ప్రభుత్వాలు చేపట్టిన పలు సంస్కరణలో భాగంగా పోలీస్ అంటే ఒక ఫ్రెండ్లీ మనిషి అని, వారితో మన కష్టాసుఖాలు తెలుసు కోవచ్చు అనే భావన కలిగించే రీతిలో ప్రభుత్వాలు ప్రయాణించడంగమనార్హం. అందుకు మచ్చుతునక సత్యసాయి జిల్లా సోమందేపల్లి పోలీస్ స్టేషన్. ఎంతోమంది పోలీస్ బాసులు స్టేషన్ను ఏలిన, వారందరికీ భిన్నంగా ప్రస్తుత ఎస్సై రమేష్ బాబు నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, తనదైన శైలిలో పోలీస్ స్టేషన్కు వచ్చే వారి పట్ల గౌరవంగా ప్రవ ర్తిస్తూ మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు. మండలానికి వచ్చి మూడు నాలుగు నెలలు కావస్తున్న తాను పోలీసు అన్న విషయాన్ని మరిచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు, సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న వైనం అందరినీ ఆకట్టుకుంటుంది. నిన్నటి రోజు ఒక వృద్ధ మహిళను కన్న కొడుకులే నిర్ధాక్షణంగా సోమందేపల్లి పెద్దమ్మ గుడి సర్కిల్లో వదిలి పోయిన సందర్భంలో, ఆ మాతృమూర్తికి భరోసా కల్పిస్తూ కొడుకుల ఆచూకీ కోసం ప్రయత్నించిన లభ్యం కానీ సందర్భంలో ఎస్సై రమేష్ బాబు ఆమెకు మనోధైర్యం కల్పిస్తూ ఓల్డ్ ఏజ్ నిర్వాహకురాలు అరుణ జ్యోతిని పిలిపించి,ముసలావిడకు ఆర్థిక సాయంఅందిస్తూ, ఆమె రక్షణ బాధ్యత మీదేనంటూ అప్పగించడం జరిగింది. భవిష్యత్తులోఆమాతృమూర్తికి ఏ అవసరంఉన్నాతమను సంప్రదించవలసిందిగా కోరడం జరిగింది. సేవా కార్యక్ర మాలకు ప్రతిరూపంగా ఆదర్శమూర్తిగా నిలుస్తున్న ఎస్సై రమేష్ బాబును అన్ని వర్గాల వారు అభినందిస్తున్నారు.

# మిరుచేసిన ప్రయత్నమే ఈ రోజు రోడ్డు విస్తరణ పనులు

ముందున్న పంచాయతీ ఈవో చంద్రశేఖర్‌ని సన్మానించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి



**పామిడి నవంబర్ 10 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో వైఎస్ఆర్సీపీ.నాయకులు పామిడి పట్టణంలో గతంలో ఈవోగా విధులు నిర్వహించి బదిలీ అయ్యి గార్లదిన్నెలో విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌ను మీరు పామిడి పంచాయతీ ఈవోగా ఎప్పుడు కనీ విని ఎరుగని రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టారు అని ఎనలేని కీర్తి గడించారని ఆయనను అనంతపురం పట్టణం నందు ఈవో చంద్రశేఖర్ సగృహం నందు ఘనంగా సన్మానించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి,ఈ కార్యక్రమంలో కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,శివారెడ్డి,కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,రామచంద్ర,రమణ, నీలకంఠారెడ్డి, జనార్దన్ రెడ్డి,నగేష్ యాదవ్, రజాక్ వలి, సాలెహ,హరి,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు...అండగా ఉంటా...

మృతుని కుటుంబానికి మాజీ మంత్రి పల్లె భరోసా



**ఓడిచెరువు, నవంబర్ 10, మనంన్యూస్ :** అధైర్య పడొద్దు అండగా ఉంటా పార్టీ అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త గంగాధర్ కుమారుడు శివ కుటుంబాన్ని ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మృతుడు శివ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మృతుడు శివ చిన్న వయస్సులో మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా తెదేపా అండగా ఉంటుందని తెలిపారు. మృతుడు శివ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మాసం సందర్భంగా వనభోజనాలు

**బెలుగుప్ప నవంబర్ 10 మనంన్యూస్ :** ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు చేయడం జరిగింది. స్థానిక మండల కేంద్రం నందు ఉన్న నగరేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం నందు ఆర్యవైశ్యులు,ఆర్యవైశ్య మహిళా మండలి ,మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వన భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యురాలు అందరూ కలిసి నగరేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.



## జిల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్ మల్టీ కమిటీ కమిటీకి దేవరకొండ ఉమాశంకర్‌కు శుభాకాంక్షలు

– టిడిపి నాయకులు బెల్లాల చెరువు చంద్ర హరి ప్రసాద్...



**గోరంట్ల నవంబర్ 10 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్ మల్టీ కమిటీ కమిటీకి దేవరకొండ ఉమాశంకర్ ఎంపికైనందుకు టిడిపి నాయకులు రాష్ట్ర వాల్మీకి సాధికార సమితి సభ్యుడు బెల్లాల చెరువు చంద్ర మరియు టిడిపి నాయకులు మామిడికాయ హరిప్రసాద్ శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలతో సత్కరిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎన్డిఏ కూటమి నియోజకవర్గ స్థాయి సమావేశంను జయప్రదం చేయండి

– మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ



**మడకశిర, నవంబర్ 10,మనంన్యూస్:** నేడు సోమవారం మడకశిర పట్టణంలోని యాదవ కల్యాణ మండపంలో ఉదయం 10-30గంటలకు జరిగే ఎన్డిఏ కూటమి నియోజకవర్గ స్థాయి సమావేశంను జయ ప్రదం చేయా ల్సిందిగా టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారంవిలేకరులతోఆయనమాట్లాడుతూ, సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు పాల్గొంటారన్నారు.తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించే సమావేశంనకు పార్టీ క్లస్టర్, యూనిట్, భూత్ ఇంచార్జ్లులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎన్డిఏ కూటమి నాయకులు హాజరై సకవేశంను విజయవంతం చేయాల్సిందిగా మండల కన్వీనర్ కోరారు.

## ఎన్డిఏ కూటమి నియోజకవర్గ స్థాయి సమావేశంను విజయవంతం చేయండి

– మండల కన్వీనర్ గణేష్



**అమరాపురం, నవంబర్ 10,మనంన్యూస్:** నేడు సోమవారం మడకశిర పట్టణంలోని యాదవ కల్యాణ మండపంలో ఉదయం 10-30గంటలకు జరిగే ఎన్డిఏ కూటమి నియోజకవర్గ స్థాయి సమావేశంను జయప్రదం చేయా ల్సిందిగా టిడిపి మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు పాల్గొంటారన్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించే సమావేశంనకు పార్టీ క్లస్టర్, యూనిట్, భూత్ ఇంచార్జ్లులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎన్డిఏ కూటమి నాయకులు హాజరై సకవేశంను విజయవంతం చేయాల్సిందిగా మండల కన్వీనర్ కోరారు.

## భక్తులతో కిటకిటలాడిన హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం

– జోరందుకున్న కార్తీక మాసం ప్రత్యేక పూజలు



**అమరాపురం, నవంబర్ 10,మనంన్యూస్:** అతి పురాతనమైన, నొళంబ రాజులు పాలి ంచిన, ప్రసిద్ధి శైవ క్షేత్రమైన అమరాపురం మండలం,హేమావతిశ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. కార్తీక మాసం రెండవ ఆదివారం సందర్భంగా స్వామివారికిపంచామృ తభిషేకం, రుద్రా భిషేకం, తదితర అభిషేక ములు జరిపించి, ప్రత్యేక అలంకరణచేసి నవైద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వియోగం గావించారు. కార్తీకమాసం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జోరందు కున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్, సిద్దలింగేశ్వర, మహేష్ స్వామిలు తెలిపారు. ఈప్రాంతభక్తులేకాకఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళ నాడుతదితరప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

# హైదరాబాద్ రవీంద్ర భారతిలో ధర్మవరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు

రాకింగ్ స్టార్స్ అకాడమి డాన్స్ మాస్టర్ లోకేష్‌కు భారత్ బుక్ అఫ్ ది రికార్డు అవార్డు



**ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణానికి చెందిన రాకింగ్ స్టార్ డాన్స్ అకాడమీ చిన్నారులు ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.డాన్స్ మాస్టర్ లోకేష్ కు భారత్ బుక్ అఫ్ ది రికార్డు 2024 అవార్డు లభించింది. హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో భారత్ఆర్ట్స్‌వారు బాలోత్సవ్ చిల్డ్రన్స్ డే సెలెబ్రేషన్స్ నిర్వహించారు.ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. వేడుకల్లో ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్స్అకాడమీవిద్యార్థులుపాల్గొన్నారు.ఈ సంద ర్భంగాడాన్స్ మాస్టర్ లోకేష్ మాట్లాడుతూ.. భారత్ ఆర్ట్స్ వారు నిర్వహించిన బాలోత్సవ్ చిల్డ్రన్స్ డే వేడుకల నిర్వహణకు రవీంద్ర భారతి ఆర్ట్స్ వారు తమను ఆహ్వానించడం, తమ విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోవడం తమకు సంతోషదాయక మన్నారు.ఈ నాట్య ప్రదర్శనలో తమ అకాడమి విద్యార్థులు సోనీ, తన్మయి,శ్రావణి,వందన, శిరీష్, దిలీప్,కావ్య, సునీల్ లు పాల్గొన్నారన్నారు.నృత్య ప్రదర్శనలిచ్చిన వారందరిని రవీంద్ర భారతి సంస్థ తరపున సీనియర్ సినీ నటి దివ్యవాణి, జబర్దస్త్ కళాకారుల చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరిం చడం జరిగిందన్నారు. తదుపరి డాన్స్ మాస్టర్ లోకేష్ కు భారత్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అవార్డుగ్రహిత,డాన్స్ మాస్టర్ లోకేష్ మాట్లాడుతూ ధర్మవరంకళలకు పుట్టినిల్లన్నారు. ఎందరో నాట్యం పట్ల ఆసక్తితో ఉన్నారని వారిని అన్నివిధాలుగా తీర్చిదిద్దడమేతనలక్ష్యమన్నారు.నాట్యం నేర్చుకోవా లని ఆసక్తితో ఉన్న పేద పిల్లలకు తాను ఉచితంగా డాన్స్ నేర్పిస్తానన్నారు. తనకు అవార్డు రావడానికి కృషి చేసిన తన తల్లి దండ్రులకు, గురువులకు, స్నేహితుడు అస్లాంకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నంకు పాల్పడిన యువతి

**డి. హీరెహాల్ నవంబర్ 10 మనం న్యూస్ :** మండల పరిధిలోని మురడి గ్రామానికి చెందిన వివాహిత పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం పాల్పడింది. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే మురడి గ్రామంలో నివాసం ఉంటున్న శైలజ తన అక్క భర్త అయినా గంగాధర్ ను ఒక సంవత్సరం కిందట ప్రేమించి రెండో వివాహం చేసుకొందని అక్కడి వారు తెలిపారు.శైలజ భర్త, తన అక్క మౌనికతో కలిసి మురిడి గ్రామంలో కాపురం ఉంటున్నారు. శైలజ తన అక్క భర్త గంగాధర్ ను పెళ్లి చేసుకోవడం వలన తన తల్లిదండ్రులు, తన అక్క



బాధపడుతుందని ఆదివారం తెల్లవారు జామున మురిడిలో తమ నివాసం బయట పెట్రోల్ పోసుకొని ఆత్మయత్నం కు పాల్పడింది. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు మంటలను ఆర్పి ప్రభుత్వాసుపత్రికి తరలించారని స్థానిక ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలియజేశారు. ఆమె పరిస్థితి ని గమనించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం హాస్పిటల్ కు వెళ్లాలని సూచించారు. మెరుగైన వైద్యం కొరకు హాస్పిటల్ నందు ఆమె చికిత్స పొందుతుందని తెలిపారు. ఆమె పుట్టినిల్లు గాజుల మల్లాపురం విడపనకల్ల మండలం తల్లిదండ్రులు ఓబయ్య తాయమ్మ తన అక్క మౌనిక కు ఒక కొడుకు ఒక కూతురు సంతానం కలరని స్థానిక ఎస్సై ఒక ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# కందేపల్లి వంతెన పనులు ప్రారంభం



**బొమ్మనహాల్ నవంబర్ 10 మనం న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని కందేపల్లి బ్రిడ్జి కోతకు గురైన విషయం విదితమే.ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా ప్రయాణించే చుట్టు పక్కల గ్రామాల ప్రయాణికు లకు, వాహనదారులకు ఈ దారి శాపంగా మారి ంది. అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రానికి, పక్క రాష్ట్రమైన కర్ణాటకకు చేరుకోవాలంటే మరో మార్గం గుండా వెళ్లాలంటే దాదాపు 60 కిలోమీటర్ల పైచిలుకు ప్రయాణి కులు ప్రయాణించి మండల కేంద్రం కు కర్ణాటక కు చేరుకు నేవారు. ఈ విషయం తెలుసు కున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెంటనే స్పందించి బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని మండల తెదేపా నాయకులకకు ఆదేశాల జారీ చేశారు.ఈ మేరకు మండల తెదేపా నాయకులు వంతెన మరమ్మత్తు పనులను ప్రారంభించారు.ఇందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు, మండల తెదేపా నాయకులకు అభినందనలు తెలిపారు.

# ఐదు పేర్లు అర్థాలతో వాటి నిజ స్వరుపాలు

– సనాతన ధర్మంలో పాటించే వాటి విశిష్టతను తెలుసుకోండి



**మడకశిర,నవంబర్ 10,మనంన్యూస్:** ఐదు పేర్లతో కూడిన వాటి నిజస్వరుపాలు ఇలా ఉన్నాయి. సనాతన ధర్మంలో పాటించే వాటి విశిష్టతలను మనం పాఠకులకోసం.పంచ భూతాలు: భూమి, నీరు, గాలి,అగ్ని (సూర్యుడు), ఆకాశం.పంచెంద్రియలు: కళ్ళు,ముక్కు, చెవులు,నాలుక, చర్మం.పంచ ప్రాణాలు: ప్రాణము, ఆపానము, ఉదానము,వ్యానము, సమానము.పంచకోసాలు: అన్నమయకోసం, ప్రాణమయకోసం,మనోమయకోసం,విజ్ఞానమయ కోసం,ఆనందమయ కోసం. పంచామృతలు: గోవు పాలు,గోవు పెరుగు, గోవు నెయ్యి, తేనె, పంచదార.పంచగవ్యాలు: గో పాలు,గో పెరుగు, గో నెయ్యి,గో పంచకం,గోమయం. పంచా రామాలు: ద్రాక్షరామం,కుమారారా మం.క్షిర రామం,సోమా రామం,ఆమారా రామం.పంచ మహా దుఃఖలు: అవిద్య,రాగ ద్వేషాలు, జీవితం పట్ల నిర్లక్ష్యం. జాడత్వం,మానవియత లేకపోవడం. పంచ లోహాలు: బంగారం, వెండి,రాగి,సీసం, తగరం.పంచాపోచారాలు: స్నానం, పూజ, నైవేద్యం,ప్రదీక్షిణం, నమస్కారం. పంచ భక్ష్యాలు: భక్ష్యము, భోజము,చొష్యము, లెహ్యము,పానీయము.పంచమహా పాతకాలు: బ్రహ్మ హత్య, సూరపానం, సురుభార్యాగమనం, బంగారం దొంగలిం చడం,పై నాలుగు పాపాలలో ఏ ఒక్క పాపం చేసినవాడితోనైనా స్నేహం చేయడం.పంచ పాండవులు: ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహ దేవుడు. పంచ కన్యలు: అహల్య, ద్రౌపతి,తార, మండొదరి,కుంతి.పంచ బుషులు: కౌసికుడు,కష్యపుడు,భరద్వాజ,అత్రి, గౌతముడు.పంచబేరాలు: ధ్రువమూర్తి, భోగ మూర్తి, కొటవు మూర్తి,ఉగ్ర మూర్తి, ఉత్సవ మూర్తి.పంచగంగలు: గంగా, కృష్ణ, కావేరి,తుంగ భద్ర, గోదావరి.పంచ మహా సముద్రాలు: పసిఫిక్, హిందూ, అంటార్కిటిక్, అర్కిటిక్, అట్లాంటిక్.లలిత కళలు: కవిత్వం, చిత్ర లేఖనం,నాట్యం, సంగీతం,శిల్పం.దేవత వృక్షాలు: మందారం, పారిజాతం,కల్ప వృక్షం, సంతానం, హరి చందనం.పంచాంగం: తిథి, వారం, నక్షత్రం,యోగం, కరణం.ఐదవ తనం: పసుపు, కుంకుమ, మంగళ సూత్రం,గాజులు, చెవాకు. పంచాయుధాలు: శంఖం (పంచజన్యం),చక్రన ము (సుదర్శనము),ఖడ్గం(నందకం),గదం (కౌమోదకి),ధనుస్సు(ఛార్జ్యము).పంచ మహా పాపాలు: స్త్రీ హత్య, శిశు హత్య, గో హత్య, బ్రహ్మ హత్య, గురు హత్య.ఇవి పంచమ పేర్లతో చరిత్ర అర్థాలు తెలిపిన ఐదు విశిష్టతల సారాంశం.

**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**



## శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

ముఖ్య అతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**చిలమత్తూరు, నవంబర్ 10, మనంన్యూస్:** మండల పరిధిలోని వీరాపురం పంచాయితీ లక్ష్మీపురంలో శ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబికా మాట్లాడుతూ మానవజాతిని మేల్కొలిపిన రామాయణాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షిది త్యాగభరితమైన జీవితమన్నారు. ఆయన రచనలు హైందవ సంస్కృతిలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. అంతే కాకుండా సమాజానికి ఎంతో శ్రేయస్సుదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరపడం అభినందనీయ మన్నారు. వాల్మీకుల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మహా కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో ఘనంగా గ్లోబల్ అఖండ భజన



**పుట్టపర్తి నవంబర్ 10 మనంన్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శనివారం సాయంత్రం గ్లోబల్ అఖండ భజన ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల సాయి భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. హరియాణా, చండీగర్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మరాఠీల భజన బృందాలు సత్యసాయి బాబా గీతాలాపన చేశారు. భక్తులు ఆధ్యాత్మిక చింతనలో మునిగితేలారు.

## కోడి పందాల స్థావరంపై పోలీసులు దాడులు

ఆరు మంది అరెస్టు - 2 కోళ్లు, రు. 5670 నగదు స్వాధీనం

**బత్తలపల్లి నవంబర్ 10 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతో పోలీసులు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలా పాలపై పోలీసులు చర్యలు చేపట్టారు.బత్తలపల్లి మండలంలోని ఈదుల ముస్టూరు గ్రామ శివారులో కోడి పందాలు జరుగుతున్నాయన్న సమాచారం అందడంతో ఆదివారం బత్తలపల్లి ఎస్సై తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఆరుమంది జూదరులను అరెస్టు చేసి వారి నుండి రు. 5670 నగదు,రెండు కోళ్లు స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీ తులసిదామ వృద్ధాశ్రమానికి దారి చూపండి



- మానవత్వంతో అధికారులు స్పందించి న్యాయం చేయండి

**మడకశిర,నవంబర్ 10,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో ఛత్రం గ్రామం వద్దఉన్న శ్రీ తులసిదామ వృద్ధాశ్రమానికి వెళ్లే దారిని అనవసరంగా బంద్ చేసారని అధికారులు స్పందించి వెంటనే ఆశ్రమం నకు దారి చూపాలని వృద్ధులు, ప్రజలు కోరారు. మడకశిర మండలం, చత్రం శ్రీ తులసీదామ వృద్ధాశ్రమంప్రారంభించి గత 23 సంవత్సరాలుగా వృద్ధులకు సేవలు అందిస్తున్న విషయం తెల్సిందే. ఆశ్రమం ప్రారంభోత్సవం నుండి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయమునకు అప్పటి భూ యజమాని నారాయణప్ప 25 అడుగులు దారి వదిలినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.మెయిన్ రోడ్డు వరకువారికుమారులు పట్టాభూమిఉందని ఆశ్రమానికి వెళ్లే దారి మూసివేసారన్నారు. ఆగస్టు 10వ తేదీ 2024 దారి మూసివేయడంతో ఇప్పటికి మూడు నెలలు గడుస్తున్నను అప్పటినుంచి తహసీల్దార్ కు ఎన్నిసార్లు విన్నవించు కున్నప్పటికి నేటికి ప్రయోజనం లేకపోవడంతో పెనుకొండ ఆర్డీఓ కు కూడా రెండు సార్లు, జిల్లా గ్రీవెన్స్ డే లో కూడా విన్నవించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వృద్ధాశ్రమంలో 60 మంది అనాథ వృద్ధులు, వికలాంగులు,అంగ వికలాంగులు ఉన్నారన్నారు. వీరందరినీ అవసరమైన సమయం లో ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి దారి లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని నిర్వాహకులు తమ ఆవేదన వ్యక్తం చేసారు. మూడు నెలలుగా అధికారులు దారి చూపిస్తారని నమ్మకంతో వేచి చూసామని కానీ అధికారులలో స్పందన రాలేదన్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వృద్ధాశ్రమంనకు దారి చూపించి తగిన న్యాయం చేయాల్సిందిగా ఆశ్రమం నిర్వాహకులు, వృద్ధులు, వికలాంగులు, ప్రజలు కోరారు.



## ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**గార్లదిన్నె నవంబర్ 10 మనంన్యూస్ :** మైనార్టీ దినోత్సవం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు శింగనమల నియోజక వర్గము ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు ముస్లిం మైనారిటీలకు పలు సంక్షేమ పథకా లను అమలు చేసారని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వహయాంలోనేమైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏర్పాటు, హజ్ హౌస్, సబ్సిడీ రుణాలు, దుల్హన్ పథకాలు,రంజాన్ తోఫా, కుట్టు మిషన్లు, మసీదుల మరమ్మతులుకు ఆర్థిక సహాయం, తదితర అభివృద్ధి,సంక్షేమపథకాలు అమలు చేయడమైనది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో హజ్ యాత్రికులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, మసీదు ల నిర్వహణ కు 5 వేలు, చంద్రన్న మదర్స నవీన విద్యా పథకం కింద 185 మదర్సలలో 555 మంది విద్యా వాలంటీర్ల నియామకం, ఉర్దూ బాషా పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం మొ. త్వరలోనే అమలు కానున్నాయని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. అంతేకాకుండా ఈద్గా, స్మశానవాటికల కొరకు స్థలాలు ఇవ్వనున్నారని శ్రావణిశ్రీ పేర్కొన్నారు

## ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే యజ్ఞాలు, యాగాలు

మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి



**బెలుగుప్ప నవంబర్ 10 మనంన్యూస్ :** ప్రజలు సుఖశాంతులతో ఉండాలని యజ్ఞ యాగాలు చేస్తున్నట్లు మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరు న్మోహన్ తంత్రి పేర్కొన్నారు. ఆదివారం శ్రీ వరసిద్ది వినాయక ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య పండితులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ శాంతులుగా ఉండాలని పంటలు బాగా పండాలనే నేపం తోనే యగ్న యాగాలు చేస్తున్నామన్నారు. బెలుగుప్ప మండల కేంద్రంలో ఉన్న వినాయకుడు అత్యంత శక్తివంతమైన వినాయకుడని ఆయన తెలిపారు. బెలుగుప్ప లో నాలుగు రోజులపాటు శ్రీ వరసిద్ది వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెలలో కర్ణాటక నందు ఉన్న బెంగళూరు పట్టణంలో ఒక గొప్ప యాగాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా దుబాయ్ నందు గల అబి దాబి పట్టణంలో కూడా మహాయాగం చేస్తున్నామన్నారు. జనవరి నెలలో తమిళనాడు రాష్ట్రం లోని కోయంబత్తూర్ పట్టణంలో కూడా విశిష్ట పూజా కార్యక్రమాలు జరిపిస్తున్నామన్నారు. బెలుగుప్ప నందు వినాయకుడి దగ్గర బొడ్రాయి చాలా దిగువన ఉందని దాన్ని కొద్దిగా పైకి లేపి పూజలు నిర్వహిస్తామన్నారు. బెలుగుప్పలో 11వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు గణపతి హోమం, మృత్యుంజయ హోమం, లక్ష్మీ వినాయక హోమం, మహా సుదర్శన హోమం, గాయత్రి హోమం, భగవతి పూజ దీపారాధన ఉంటుందన్నారు. అదేవిధంగా 12వ తేదీ మంగళవారం108 కొబ్బరికాయల హోమం,(కర్మ యోజన పూజ) సరస్వతీ పూజ,(విద్యార్థులకు) శత్రుదోష నివారణ పూజ,(కాళీ పూజ) దీపారాధన ఉంటుందన్నారు. అలాగే 13వ తేదీ గణపతి హోమం, విశేష పూజలతో (పున: ప్రతిష్ఠ) ధ్వజస్తంభన ప్రతిష్ఠ కార్యక్రమం తో పాటు గణపతి హోమం, మహా మంగళహారతి ఉంటుందన్నారు.



# ఘనంగా అమరాపురంలో గోపాష్టమి వేడుకలు

**అమరాపురం, నవంబర్ 10,మనంన్యూస్:** ు మండల కేంద్రమైన అమరాపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోపాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాశనివారంరాత్రి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా గోవుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు పాల్గొని గోమాతకుప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిష జిల్లా సామాజిక సమ రథ ప్రసాద్ ప్రఖండకార్యదర్శిమాట్లాడుతూగోమాతలో అందరూ దేవుళ్ళు కొలువై ఉన్నారని గోవులు పూజించడం ద్వారా సర్వ రోగాలునయంఅవుతా యన్నారు. గోవును కాపాడుకోవడం మనందరి బాధ్యతన్నారు. ఎవరైతే గోపూజ నిర్వహిస్తారో వారికి ఆయురారోగ్యాలు, కీర్తి, ధనం,జ్ఞానం, క్షేమం లభిస్తాయనిఅన్నిపాపాలు తొలగిపోయి పుణ్యఫలం లభిస్తుందన్నారు. గోవు లక్ష్మీదేవి స్వరూపం కావడంతో గోపూజ చేస్తేసకలఐశ్వర్యారా లను పొందవచ్చని ప్రసాద్ స్పష్టంగా వివరించారు. కార్యక్రమంలోవిశ్వహిందూ పరిషత్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## కొడిమి జర్నలిస్టు కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం..

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం నవంబర్ 10 మనంన్యూస్‌ప్రతినిధి:** కొడిమి జర్నలిస్ట్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆదివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు నగరంలోని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఇంటికి వెళ్లి తమ కొడిమి కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు కాలనీలో ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను సీనియర్లు, అర్హులైన పాత్రికేయులకు పట్టాలుగామంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే పట్టాలు పొంది రికార్డులో నమోదు కాని వారి వివరాలను రెవిన్యూ రికార్డుల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా స్థలాలు పొందాలని చూస్తున్న వారి చర్యలను నివారించాలన్నారు. ముఖ్యంగా కొడిమి జర్నలిస్ట్ కాలనీలో ఆక్రమణ లను తొలగించాలన్నారు.కాగా ఈ సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ అర్హులైన పాత్రికేయులకు కాలనీలో పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తా మన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు రమణ, శ్రీరాములు, రామచంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ట్రెజరర్ చౌడప్ప, పలువురు కెమెరామెన్లు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయిన బాలుడు..

శవాన్ని వెలికితీయించిన పోలీసులు

**ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్ :** ధర్మవరం చెరువు మొదటి మరువ దగ్గర ఆదివారం సాయంకాలం ఓ బాలుడు నీటిలో పడి మునిగిపోయాడు. పట్టణంలోని పల్లవి థియేటర్ వద్ద నివసిస్తున్న ఫయాజ్, యాస్మిన్ దంపతుల ఏకైక కుమారుడు లుక్మాన్ (10)తన స్నేహితులతో కలసి మరువపోతున్న చెరువును చూడడం కోసం మొదటి మరువ వద్దకు వెళ్లి కాలుజారి చెరువులో పడిపోయాడు. బాలుడి ఆచూకీ కోసం పోలీసులు గజ ఈతగాళ్ళను రంగంలోకి దించి శవాన్ని వెలికి తీయించారు.కాగా విషయం తెలియగానే రాష్ట్ర మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు, నాయకులు డోలా రాజారెడ్డిలు సంఘటనా స్టలికి చేరుకొని మృతుడి కుటుంబీకులను ఓదార్చారు.

## ఉపాధి హామీ పథకం టెక్నీకల్ అసిస్టెంట్ రమేష్ మృతి దురదృష్టకరం

– సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి

**గుడిబండ, నవంబర్ 10,మనంన్యూస్:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం టెక్నీకల్ అసిస్టెంట్ వడ్డే రమేష్ అకాలమృతి దురదృష్టకరమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు. గుడిబండ మండలం, కూగిరనపాళ్యం గ్రామానికి చెందిన వడ్డే రమేష్ ప్రస్తుతం కల్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం టెక్నీకల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఆదివారం మరణించారు. రమేష్ మరణ వార్త తెలుసుకున్న రఘువీరారెడ్డి మృతుని స్వగ్రామం నివాసం చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన దేవుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మందలపల్లి నాగరాజు, కాంట్రాక్టర్ బూదిపల్లి నాగభూషణ,ఉపాధిహామీ పథకంఅధికారులు,సిబ్బంది, మిత్రులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# మనోబంధు సేవలను విస్తరిస్తాం

వ్యవస్థాపక కమిటీ వెల్లడి



**ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్:** మనోబంధు ఫౌండేషన్ సంస్థను ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో విస్తరించడం జరుగుతుందని మనోబంధు వ్యవస్థాపక కమిటీ నాయకులు డాక్టర్ సత్య నిర్ధారణ, డాక్టర్ నరసింహులు, శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ లు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశములో పలువురు పాల్గొని కార్యాచరణ ప్రణాళిక పై చర్చలు జరిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మనోబంధు సేవలను విస్తరించడానికి కార్యక్రమ ప్రణాళికలను సంసిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మానసిక వికలాంగులకు పునరావాసం కల్పించడానికి ఏపీలోని అన్ని జిల్లాలలోనూ స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములు చేయడానికి మనోబంధు ఫౌండేషన్ కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ సత్య నిర్ధారణ్ అధ్యక్షత వహించారు.డిసెంబర్ మూడవ తేదీ జరుగబోవు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మనోబంధు కవిత శీర్షికను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మనో బంధు కన్వీనర్ గా బీరే శ్రీరాములు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గుంతకల్లుకు చెందిన రాధా మహిళా మండలి ప్రతినిధి తులసిబాయి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్న సూక్తి తో అందరూ ముందుకు సాగాలన్నారు. పాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామప్ప మాట్లాడుతూ ఈనెల 14న రాయచోటిలో జరిగే స్వచ్ఛందల సంస్థల సమావేశంలో సమస్యలపై మరింత చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయస్థాయిలో వీటిని పరిచయం చేయడానికి కడపలో డిసెంబర్ 8న సామాజిక చైతన్య సంస్థ వారిచే ప్రజాసంఘాల స్వచ్ఛంద సంస్థల నేషనల్ వర్క్ షాప్ జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.మానసిక బాధితుల సమాచారం ఎవరికైనా తెలిసి ఉంటే శ్రీరాములు సెల్ నెంబర్ 73308004832 తెలపాలని సంస్థ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో సభ్యులు రాజు, తులసిబాయి, రామప్ప, రోటరీ క్లబ్ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, జయసింహ, వేణుగోపాల్, రమేష్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వంతో 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం

- దేశంలో ఏ పార్టీ కార్యకర్తకు ఇలాంటి పథకం లేదు.. ▪ భవిష్యత్‌లో సభ్యత్వం ఉంటేనే పదవులు
- ఒక్క తెలుగుదేశం కుటుంబ సభ్యులకే కుటుంబ భరోసా ▪ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**ఆమడగూరు నవంబర్ 10 మనంన్యూస్ :** టీడీపీ సభ్యత్వం తీసుకున్న పార్టీ కార్యకర్తకు వంద రూపాయలతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు చౌడేశ్వరి కళ్యాణ మండపం లో టీడీపీ సభ్యత్వ నమోదు పై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భవిష్యత్ లో సభ్యత్వం ఉన్న వారికే పార్టీలో పదవులు లభిస్తాయని అన్నారు. ఇందులో పార్టీ ఎలాంటి రాజీ పడదని అన్నారు. రూ.100 ల టీడీపీ సభుత్వంతో రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఏకైక ప్రాంతీయ పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని సగర్వంగా చాటి చెప్పవచ్చునని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 15000 సభ్యత్వాలు నమోదు చేశారని ఇది లక్ష సభ్యత్వాలు నమోదు చేసే విధంగా లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి టీడీపీ లో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ప్రతి టీడీపీ కార్యకర్తకు టీడీపీ సభ్యత్వ కార్డు రక్షణ కార్డులాంటిదన్నారు. ఇకపై సభ్యత్వం ఉండి పార్టీకి పనిచేసిన కార్యకర్తకే తగిన గుర్తింపు ఇస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సభ్యత్వ కార్డు ఉన్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం దహన సంస్కారాల కోసం రూ.10వేలు రూపాయల సౌకర్యం వెంటనే ఉంటుందని తెలిపారు.టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పుట్టపర్తి నియోజవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ లో అగ్రభాగంలో నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కాలే నాయక్ శ్యాం బాబు ,కృష్ణమూర్తి , కృష్ణారెడ్డి ,రామచంద్ర ,రాజారెడ్డి , సుధాకర్ రెడ్డి,గోవిందు ,రామకృష్ణ , బి.యన్.మూర్తి, టైలర్ రామంజీ, తుమ్మిల్ రెడ్డి, నారాయణ , నంజప్ప,బూత్ కన్వీనర్లు, స్టోర్ డీలర్లు ,నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెటరన్ జర్నలిస్టు సమస్యలపై వినతి పత్రం

- ఉమ్మడి జిల్లాల జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు కే.బాబ్జాన్ ప్రధాన కార్యదర్శి టిడి జయరాం రెడ్డి
- వెటరన్ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా ▪ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి నవంబర్ 10 మనంన్యూస్ :** అనంతపురం, సత్య సాయి జిల్లాల వెటరన్ జర్నలిస్టులఅసోసియేషన్ అధ్యక్షులు కే.బాబ్జాన్ ప్రధాన కార్యదర్శి టిడి జయరాం రెడ్డి కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. వీరిరువురు ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కలిసి జర్నలిస్టు సమస్యలను విన్నవిస్తూ వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు నెలకు పదివేల రూపాయల నుండి 15 వేల రూపాయల



పేన్షన్‌సౌకర్యంఉన్నదనికానీ ఆంధ్రప్రదేశ్లో వెటరన్ జర్నలిస్టులకు ఆ సౌకర్యం లేదని, అసోసియేషన్ నాయకులు పల్లె సింధూర రెడ్డి కి వివరించారు. మన రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం గాని, ఇంటి నివేశ స్థలాలు కానీ, పక్కా గృహాలు కానీ నిర్మించి ఇవ్వలేదని మన రాష్ట్రంలో ఆరు వందలకు పైగా వెటరన్ జర్నలిస్టులు ఉన్నారని ఆమెదృష్టికితీసుకువెళ్లారు.ఈ విషయం ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముమ్మరంగా వాహనాల తనిఖీ

వాహనదారులకు హెల్మెట్ల వాడకంపై శిక్షణ – అమడగూరు ఎస్సై వెంకట్ నారాయణ

**అమడగూరు నవంబర్ 10 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని చినగానిపల్లి చెక్ పోస్ట్ వద్ద ఆదివారం నాడు మండల ఎస్సై ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించి ప్రాణాపాయం నుండి కాపాడుకోవాలని వాహనాలకు రికార్డులు తప్పనిసరిగా ఉండాలని, హెల్మెట్ల వాడకంపై వాహనదారులకు శిక్షనా కార్యక్రమం నిర్వహించారు. పలు వాహనాలకు రికార్డులు పరిశీలించి రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మద్యం తరలించిన, అమ్ముతున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపబడుతుందని నివాస ప్రాంతాలలో అసాం ఘిక కార్యక్రమాలు ఏవైనా చేసిన ,కొత్త వ్యక్తులు ఎవరైనా అను



మానాస్పదంగా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# కుళాయిల్లో నెలకోసారి త్రాగునీరు..

▪ ఫ్లోరైడ్ నీటితో అనారోగ్యాలు ▪ అందని తుంగభద్ర జలాలు ▪ ఆగిపోయిన త్రాగునీటి పథకం పనులు.. పట్టించుకోని పాలకులు ▪ ఆగిపోయిన తాగునీటి పథకం పనులు పూర్తి చేస్తాం ▪ ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం నవంబర్ 10 మనం న్యూస్ ప్రతినిధి :** రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని అనంతపురం రూరల్, ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు తాగునీరు లభించక అనేక బాధలు పడుతున్నారు. ముఖ్యంగా పలు గ్రామాలలో ఫ్లోరైడ్ నీటితో అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ ఏడాది మార్చి నెలాఖరుకల్లా తుంగభద్ర జలాలు అందిస్తామని, అవి అందించిన తర్వాతనే ఓటు అడగడానికి వస్తామని గత వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రకటించడం జరిగింది. అయితే ఆయన తన హామీని నెరవేర్చలేక పోయారు. సార్వత్రిక ఎన్నికలలో ఆయన ఓటమి చెందడం,మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ రాప్తాడు ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారం లోకి రావడంతో ప్రజల ఆశలు చిగురించాయి. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ హయాంలో తాగునీటి పథకం పనులు త్వరితగతిన పూర్తి కాగలవని,ఫ్లోరైడ్ బెడద లేకుండా తమకు పవిత్రమైన తుంగభద్ర జలాలు అందగలవని ఆశిస్తూ ప్రజలు ఎదురు చూస్తున్నారు. కాగా తుంగభద్ర జలాల సరఫరాకు సంబంధించిన పనులు మొదట్లో కొంతకాలం బాగా జరిగాయి. తదుపరి పైపు లైన్ నిర్మాణపు పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం తుంగభద్ర జలాల సరఫరా గురించి అనుకునేవారే లేరు. ప్రజలు మాత్రం తమకు నీటి కష్టాలు తప్పేట్టు లేదని వాపోతూ తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గత వైసిపి పాలనలో వారు అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి నిర్మాణపు పనులు చేయకుండా తీవ్ర జాప్యం చేసి ఎన్నికలు దగ్గర పడ్డాక పథకాన్ని మంజూరు చేశారు. అటువంటి సమయంలో నిధులు విడుదల చేసి టెండర్లు పిలిచారు. కొంత మేర పనులు జరిగి ఆగిపోయాయి. దీన్ని గురించి పట్టించుకునే నాథుడే లేడు. తుంగభద్ర జలాలను అనంతపురం రూరల్ మండలంలోని 31గ్రామాలకు, ఆత్మకూరు మండలంలోని 25 గ్రామాలు, కనగానపల్లి మండలంలోని 27 గ్రామాలు, రామగిరి మండలంలోని 27 గ్రామాలకు అందించడానికి గతంలో రు. 297 కోట్లు మంజూరు కావడం జరిగింది. మొదటి విడతగా రు. 95కోట్లు విడుదల చేశారు. తదుపరి నిధులతో పాటు పనులు కూడా ఆగిపోయాయి. ఆగిపోయిన పనుల పునరుద్ధరణ, వాటికి కావాల్సిన నిధుల గురించి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇప్పటివరకూ దృష్టి సారించలేదు. ఇక నీటి సమస్య విషయానికొస్తే ముఖ్యంగా అనంతపురానికి సమీపంలోని రూరల్ పరిధిలోని అనేక గ్రామాలకు సంబంధిత పంచాయతీ వారు ఫ్లోరైడ్ నీటిని కుళాయిల ద్వారా అందిస్తున్నారు. బోర్ల నుండి ట్యాంకులకు పైప్లైన్ ద్వారా వచ్చే నీటిని కనీసం శుద్ధి కూడా చేయకుండా అలాగే కొళాయిలకు వదులుతున్నారు. ఏ. నారాయణపురం పంచాయతీ వారు వదులుతున్న కుళాయి నీటిలో టీడీఎస్ ఫ్లోరైడ్ శాతం వెయ్యికి పైగా ఉంది. ఈ నీటిని తాగితే ఇక ఇంతే సంగతులు. ఈ నీరు తాగడానికి పనికిరావని, స్నానాలకు ఇతరత్రా వాటికి వాడినప్పటికీ ప్రజలకు అనారోగ్యాలు సంభవిస్తున్నాయి. చర్మవ్యాధులతో పాటు శరీర దృఢత్వం కోల్పోవడం, ఎముకలు బలహీనపడడం వంటి వాటితో ప్రజలు బాధపడుతున్నారు. అలాగే ఈ నీటిని వాషింగ్ మిషన్లకు, వాటర్ ప్యూరిఫైయర్లకు వినియోగిస్తే అవి చెడిపోతున్నాయి. జిల్లా కేంద్రమైన అనంతపురం శివార్లలో గల నారాయణపురం, పాపంపేట, భాగ్యనగర్ కాలనీలతోపాటు కళ్యాణదుర్గం, బళ్ళారి బైపాస్ రోడ్లలో గల వివిధ కాలనీలకు నెలకు ఒకసారి కూడా కొళాయిల్లో మంచినీళ్లు రావడం లేదు. ఈ తాగునీటి సమస్యతో గతంలో పంచాయతీ వారు ఇళ్లకు కొళాయి కనెక్షన్లు కూడా ఇచ్చేవారు కాదు. కొళాయి కనెక్షన్ ఇస్తే ప్రజలు కులాయి పన్నులు చెల్లించేప్పుడు గొడవ చేస్తారన్న ఉద్దేశంతో కొళాయి కనెక్షన్లు మంజూరు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన జలజీవన్ మిషన్ వారు కొళాయి కనెక్షన్లు ఇచ్చారు. అయితే వాటిలో నెలకోసారి కూడా తాగునీరు అందడం లేదు. రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని అనేక పంచాయతీల ప్రజలు దశాబ్దాల నుండి తాగునీటి కోసం అలమటిస్తున్నారు. పీఏబీఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్, కనగానపల్లి, రామగిరి మండలా లోని పలు గ్రామాలకు తాగునీటిని అందించడానికి రూపొందించబడిన తుంగభద్ర జలాల తాగునీటి పథకం మరుగున పడింది. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా అతి త్వరలో అనంతపురం రూరల్, ఆత్మకూరు మండ లాల పరిధిలోని అనేక గ్రామాల ప్రజలకు ఇంటింటికీ కుళాయి కనెక్షన్ లు యిచ్చి తుంగభద్ర జలాలు అందిస్తామన్నారు. అయితే నిర్మాణపు పనులు ఆగిపో యాయి. ప్రజలు తాగునీటి కోసం అలమటిస్తున్నారు. కూడేరు మండలం పీఏబీఆర్ నుండి ఆత్మకూరు అనంత పురం రూరల్ మండలాలకు తాగునీటిని అందించేందుకు పైప్లైన్ పనులు కొంతవరకు జరిగి ఆగిపోయాయి. గత ప్రభుత్వం విడుదల చేసిన రు. 95 కోట్లలో ఆత్మకూరు మండలానికి రు. 54 కోట్లు, అనంతపురం రూరల్ మండ లానికి రు. 41 కోట్లు కేటాయించారు. 22 కిలోమీటర్ల మేర పైప్ లైన్ పనులకు సంబంధించి కేవలం నాలుగు కిలోమీటర్ల మేర మాత్రమే పైపు లైన్ పనులు జరిగాయి. మిగిలిన పైప్ లైన్ పనులు, ట్యాంకుల నిర్మాణాలు, తదితర పనులు అన్నీ ఆగిపోయాయి. సకాలంలో తాగు నీటి పనులు పూర్తయి ఉంటే రోజుకు కోటి 20 లక్షల లీటర్ల త్రాగు నీరు సరఫరా అయి ఉండేవి. ఇందు లో ఆత్మకూరు మండలానికి సంబంధించి 25 గ్రామాలకు రోజుకు 35 లక్షల లీటర్లు, అనంతపురం రూరల్ మండలంలోని 31 గ్రామాల్లో రోజుకు 50 లక్షల లీటర్ల నీరు సరఫరాఅయ్యి వుండేది. అదే విధంగా సత్య సాయి జిల్లా కనగానపల్లి మం డలంకొండపల్లి సమీపంలో ఉన్న సంపు కు రోజుకు 35 లక్షల లీటర్ల నీరు పైప్ లైన్ ద్వారా అంది ఉండేది. కొండపల్లి నుండి ఆర్డబ్ల్యూఎస్ పైప్లైన్ ద్వారా కనగానపల్లి మండలంలోని27 గ్రామాలకు, రామ గిరి మండలంలోని 27 గ్రామాలకు, అక్కడి నుండి పైప్లైన్ ద్వారా 35 లక్షల లీటర్ల నీరు అందేవి. అంత కలిపి రాప్తాడు నియోజక వర్గంకు కోటి 20 లక్షల లీటర్ల నీరు రోజుకు సరఫరా అయి ఉండేది. ఇక ట్యాంకుల విషయానికొస్తే ఆత్మకూరు మండలానికి 18 ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉంది. 40 వేల లీటర్ల సామర్థ్యం నుండి 2.50లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. సంపుల విషయానికొస్తే పీఏబీఆర్ డ్యాం వద్ద ఒకటి,కూడేరు మండలం నారాయణపురం వద్ద మరొకటి, ఆత్మకూరు వద్ద ఒక సంపును నిర్మించాల్సి ఉంది. ఆత్మకూరులో రెండులక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును, పంపనూరు వద్ద లక్ష లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును, అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి క్రాస్ వద్ద లక్ష లీటర్ల ట్యాంకును నిర్మించాల్సి ఉంది. ఇవి కాక మూడు పంపింగ్ రూములు నిర్మించాల్సి ఉంది. ఈ పనులు ఏవి జరగకపోవడంతో తాగునీరందుక అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఫ్లోరైడ్ నీటితో అనారోగ్యాలకు గురవుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చి నాలుగైదు నెలలవుతున్నా ప్రభుత్వం ఇప్పటి వరకూ తుంగభద్ర జలాలనుఅందించేకార్యక్రమంచేపట్టలేదు. తమకు తుంగభద్రజలాలు అందేది ఎన్నడో,నీటిసమస్య ఎప్పుడు పరిష్కారం అవు తుందో అంటూ ప్రజలు ఎదురు చూస్తు న్నారు. ముఖ్యంగారాప్తాడుఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయగల రన్న విశ్వాశాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ** : తన రాప్తాడు నియోజకవర్గంలో నీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాలసునీతమ్మఅన్నారు. గతవైసిపిప్రభుత్వంలో ఆగి పోయిన తుంగభద్ర జలాల నీటి పథకాన్ని పున రుద్ధరిస్తా మన్నారు. ఇందుకు పరిశీలనలు జరుపుతున్నా మన్నారు. సత్యసాయినీటిపథకంద్వారాకూడా నీటి సమస్య అధికంగా ఉన్నప్రాంతాలకు తాగునీటిని అందించాలని కూడా ప్రయత్నిస్తున్నామన్నారు. ఇవన్నీజరగాలంటే సమయం పడుతుందన్నారు.

## వివాహిత బలన్మరణం



**డి. హీరేహాల్ నవంబర్ 10 మనంన్యూస్ :** ఉరి వేసుకుని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం పులకుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా బళ్లారి జిల్లా, రజాపురం గ్రామానికి చెందిన తిప్పయ్య, ఓబక్క లకు నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు సంతానం, మూడవ కూతురు అయిన నాగరత్నమ్మ వయస్సు 28 సంవత్సరాలు, ఈమెను రాయదుర్గం నియోజకవర్గం, డి.హీరే హాల్ మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన శ్రీరాములు కిచ్చి ఆరు సంవత్సరాలు క్రితం వివాహం చేసారు. ఆమె కు ఒక కొడుకు సంతానం, అయితే గత కొన్ని సంవత్సరాల కాలంనుండి తన భర్త శ్రీరా ములు, అత్త రేణుకమ్మ, మరిది గవిసిద్ద తీవ్రంగా వేధించేవారని, తన కూలి డబ్బులను కూడా తనకు తన బిడ్డకుఖర్చుపెట్టుకుంటాను అన్నప్పటికి ఒప్పుకునే వారుకాదని ప్రతి విషయానికి ముగ్గురు వేధించే వారు, ఈ నేపథ్యంలో మనస్థాపనికి గురైన నాగరత్నమ్మ శనివారం రోజు రాత్రి తన భర్త గొడవ పడటంతో రాత్రి ఇంట్లో ఉరి వేసు కొని చనియినట్టు ఆమె తండ్రి తిప్పయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీరాములు కుటుంబ సభ్యులైన ముగ్గురి పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడుతున్నామనిఎస్సై తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### పది మంది అరెస్టు.. రూ,59,100 నగదు స్వాదీనం

**ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్** : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతోధర్మవరం పట్టణంలోని దుర్గమ్మ గుడి వెనుక భాగంలో గల పేకాట స్థావరంపై ఆదివారం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న పది మందిని అరెస్టు చేసి రూ, 59,100 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## విద్యుత్ ట్రూ ఆఫ్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలి



**కళ్యాణదుర్గం నవంబర్10మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక దేవిరమ్మ కాలనీ ,ఆర్డీటి ఆసుపత్రి ప్రాంతాలలో 14 తేదీ ప్రజా సమస్యలపై జరుగు సిపిఎం ప్రజాపోరు ధర్నాను జయప్రదం చేయాలంటూ సిపిఎం నాయకులు కరపత్రాలను పంచుతూ విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని,పెరిగిన నిత్యావసర సరుకులను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమంటూనే తక్షణం " ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో 6400 కోట్లు రూపాయల భారాన్ని చంద్ర బాబు ప్రభుత్వం ప్రజలపై వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంద న్నారు పెరిగిన ధరలను, నిరు ద్యోగం, మహిళలు,పిల్లలు పై జరుగుతున్న దాడులనుఅరికట్టాలనికోరారు..విశాఖఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా చూడాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాకా నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని వేచిచూస్తున్నారు కానీ డిఎస్సీ వాయిదా పడింది అలాగే గ్రూప్ 1,గ్రూప్ 2 అభ్యర్థులు కోచింగ్ సెంటర్లకే పరిమితమవుతున్నారు.. ప్రభుత్వం వెంటనే రిక్రూట్ మెంట్ ప్రారంభించి ఉద్యోగాలు,ఉపాది చూపాలన్నారు

## కార్తీక మాసంలో విరబూసిన బ్రహ్మ కమలం

**చిలమత్తూరు, నవంబర్ 10, మనంన్యూస్:** మండల పరిధిలోని చిలమత్తూరు పంచాయతీ చినన్నపల్లిలో ఓ రైతు ఇంట్లో బ్రహ్మకమలం విరబూసింది. కార్తీక మాసం కావడంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పలు వివాహ వేడుకలకు ఎంపీ బీకే పార్థసారథి హాజరు...



**రొద్దం నవంబర్ 10 మనంన్యూస్ :** రొద్దం మండలం, టిడిపి నాయకులు కొగిర నాగరాజు కుమారుడి వివాహం పెనుకొండ గోల్డెన్ ఎంపైర్ ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు హిందూపురం పార్లమెంటు ఎంపీ బి కే పార్థసారథి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెనుకొండ పట్టణానికి చెందినటిడిపినాయకులు బోయ గోపి కూతురు వివాహా వేడుకలు ఆదివారం పెనుకొండవన్సిక ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రులతో ఘనంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకలకు కూడా హిందూపురం పార్లమెంట్ ఎంపీ బి.కే పార్థసారథి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఆయామండలాల స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

